# కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరు

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ యువ నాయకులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబర్22 : కూకట్‌పల్లిలో కాంగ్రెస్, బీజేపీ, జనసేన పార్టీల నేతలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని.. పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆయా పార్టీల నేతలంతా బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో మూసాపేటకు చెందిన బీజేపీ యువనేత హితేష్‌సాగర్‌తో పాటు 50 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ పాలనలో కష్టాలు చూసిన ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సుపరిపాలనను యావత్ ప్రజానికం గమనిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలప్పుడు వచ్చి మాయమాటలు చెప్పే నాయకుల మాటలను స్థానిక ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కూకట్‌పల్లిలో బీఆర్ఎస్ గెలవడం ఖాయమని.. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం యువనేతలు పనిచేయాలని కోరారు.



ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు హితేష్‌సాగర్, యువకులు

## మాధవరం కృష్ణారావు గెలుపు ఖాయం..



బేగంపేట్ మయూరిమార్గ్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మహేశ్వరి

బేగంపేట్ నవంబర్ 22: కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాదవరం కృష్ణారావును అధిక మెజార్టీతో గెలిపించాలని బేగంపేట్ కార్పొరేటర్ టి.మహేశ్వరి ఓటర్లను కోరారు. బుధవారం బేగంపేట్‌లోని ప్రకాశ్‌నగర్, అల్లంతోట బావి, మయూరిమార్గ్, శ్యాంలాల్ బస్తీలలో ఆమె స్థానిక నాయకులు, బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు తనయుడు, కార్యకర్తలతో కలిసి మాధవరం కృష్ణారావుకు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, డివిజన్ అధ్యక్షుడు సురేశ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి నరేశ్, సీ సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మద్దతుగా విస్తృత ప్రచారం..**

బాలానగర్, నవంబర్ 22 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు జరుగుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సతీమణి మాధవరం లక్ష్మిబాయి అన్నారు. బుధవారం ఫతేనగర్ డివిజన్‌లో డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్‌తో కలిసి మాధవరం లక్ష్మిబాయి, అక్క రమాదేవి, కూతురు శ్రీలత, కోడలు అమూల్యలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికారు. డివిజన్ పరిధిలోని భరత్‌నగర్‌కాలనీ, హెచ్ఐజీ, ఎల్ఐజీ, ఎంఐజీలలో విస్తృతంగా ప్రచారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బాలానగర్‌లో..**

ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఓటర్లను కోరారు. బుధవారం డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కారు గుర్తుకు ఓటెయ్యండి**

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 22 : బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపు కోసం కారు గుర్తుకు ఓటెయ్యాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని సాయిబాబా కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. కూకట్‌పల్లి బిడ్డగా ఎమ్మెల్యే కృష్ణారావు పదేండ్ల కాలంలో కాలనీలు, బస్తీలలో ప్రజా సమస్యలన్నీ పరిష్కరించారన్నారు. రామాలయం, చిత్తారమ్మ దేవాలయాలను పునర్నిర్మించడం ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉండి సేవ చేశారన్నారు. చేసే పనులను చూసి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీని అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు వాసుదేవరావు, సంతోష్, ప్రభాకర్, విష్ణు తదితరులున్నారు.

**భారీ మెజార్టీతో గెలిపిద్దాం..**

బాలాజీనగర్‌లో ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరించి పేదలకు సంక్షేమ ఫలాలు అందించిన మాధవరం కృష్ణారావు మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబూరావు అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని హబీబ్‌నగర్, శక్తినగర్ కాలనీలలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని మతాలు, వర్గాలు, ప్రాంతాలకు సమప్రాధాన్యత లభించిందని.. కాలనీలు, బస్తీలన్నీ అభివృద్ధి చెందాయన్నారు. మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నేతలున్నారు.



భరత్‌నగర్‌కాలనీలో కరపత్రాలు అందజేస్తూ కారు గుర్తుకు ఓటువేసి మాధవరం కృష్ణారావును గెలిపించాలని ఓటర్లను కోరుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు సతీమణి లక్ష్మీబాయి



కేపీహెచ్‌బీ కాలనీలో ప్రచారంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు

**కులాలు, మతాలు వద్దు.. అభివృద్ధే ముద్దు**

కులాలు, మతాలు వద్దని.. అభివృద్ధే ముద్దని.. కేపీహెచ్‌బీ కాలనీని ఆదర్శవంతంగా అభివృద్ధి చేసిన మాధవరం కృష్ణారావును ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించుకుందామని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని గోపాల్‌నగర్, శిల్పా ఎవెన్యూ, విశ్వంభర ఎన్‌క్లేవ్, శ్రీలాపార్కు ప్రైడ్, బుద్ద వర్టెక్స్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. పదేండ్ల కాలంలో కేపీహెచ్‌బీ కాలనీలో వేలాది కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని.. చేసిన పనులు కండ్లముందే కనిపిస్తున్నాయన్నారు. ఎన్నికలప్పుడు కనిపించే నాయకులు చెప్పే మాయమాటలు నమ్మొద్దని.. అభివృద్ధి చేసిన కృష్ణారావును ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పాతూరి గోపి, రాజేశ్‌రాయ్, సాయిశ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నేతలున్నారు.

**సంక్షేమాన్ని చూసి ఆదరించండి**

అల్లాపూర్,నవంబర్20: సంక్షేమాన్ని చూసి ఆదరించండి, గత తొమ్మిన్నర ఏండ్లలో ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజవర్గాన్ని అభివృద్ధి పరిచిన ఘనత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుదేనని కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని రాజీవ్‌నగర్ లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కార్పొరేటర్ ఇంటింటికి వెళ్లి మ్యానిఫెస్టోను అందజేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



ఫిరోజ్‌గూడలో కరపత్రాలు పంచుతూ కారుగుర్తుకు ఓటు వేసి మాధవరం కృష్ణారావును గెలిపించాలని ఓటర్లను కోరిన కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



కూకట్‌పల్లి సాయిబాబానగర్‌లో ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ



ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం



బాలాజీనగర్ హబీబ్‌నగర్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబూరావు, బీఆర్ఎస్ నేతలు

## నేడు రెమెడీలో ఉచిత వైద్యశిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 22 : కేపీహెచ్‌బీ కాలనీ 4వ రోడ్డులోని రెమెడీ వైద్యశాలలో ఉచిత కార్డియాలజీ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యశాల నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. నేడు (గురువారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్యశాల డాక్టర్లు జె.రామకృష్ణ, డి.నెహుషాగోపాల్‌ల పర్యవేక్షణలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి చికిత్సలో రాయితీ ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు.. 9912222042 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## లక్ష బిల్వార్చన

కొండాపూర్, నవంబర్ 22 : చందానగర్‌లోని విశాఖ శ్రీ శారదా పీఠ పాలిత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ సముదాయంలో బుధవారం లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సత్యసాయి ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహాన్యాసముల అనంతరం ఏకాదశ రుద్రాభిషేకము, అన్నాభిషేకము, కుంభాభిషేకములతో పాటు లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన(సామూహికంగా) నిర్వహించారు.

**SUMMONS**
**IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY**
**O.S. NO. 815 OF 2020**

Between:
B.Manemma & Others ...Plaintiffs
AND
K.Kumar & others ...Defendants

To
7.M.V.S.A.K. Durga Raju S/o. Late. Narayan Raju, Aged about 51 years, Occ: Agriculture, R/o. Plot No. 790, Bhagatsinghnagar, Kukutpally, Hyderabad.
8. P.Sudhakar Rao S/o.Venkat Rao, aged about 65 years, Occ: Agriculture, R/o. 1-58/6/86, Madeenaguda, Rangareddy district.
...Defendant on. 7 & 8

Whereas the plaintiffs filed the above suit for partition & separate possession and the same stands posted on 11-12-2023 at 10.30 A.M for your appearance. If you fail to appear on the said date and time the matter will be heard and determined in expartee.

(BY ORDER OF THE COURT)
**Sd/- R. VINOD REDDY, B.Shankariah,** Advocates
182/3RT, Vijayanagar Colony, Hyderabad-500 057